మహిళా సాధికారతే జగనన్న లక్ష్యం



మహిళలకు చెక్కు పంపిణీ చేస్తున్న మంత్రి మేరుగు నాగార్జున, ఎంపీపీ వాకా అరుణ, మహిళలు

మద్దిపాడు: రాష్ట్రంలో మహిళల సాధికారతే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, సంతనూతలపాడు ఇన్‌చార్జి మేరుగ నాగార్జున అన్నారు. మంగళవారం మద్దిపాడు ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన జగనన్న చేయూత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రసంగించారు. సీఎం జగన్, మహిళల సాధికారత కోసం కృషి చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తానని చంద్రబాబు.. ఇప్పుడు ముఖ్యమంత్రికి గ్రాఫ్ పెరగడం చూసి అక్కసుతో ఇష్టాను సారంగా హామీలు ఇస్తున్నారన్నారు. పథకాలు ఇస్తూ అందరినీ సోమరిపోతులను చేస్తున్నారని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్నారంటూ సీఎం జగన్‌ను విమర్శించిన చంద్రబాబు ఇప్పుడు తాను అధికారంలోకి వస్తే మరిన్ని పథకాలు అందిస్తానంటూ అబద్ధాలు మొదలు పెట్టారన్నారు. మీ కుటుంబాలలో నావలన మేలు జరిగితేనే ఓటు వేయండని ధీమాగా అడుగుతున్న ముఖ్యమంత్రి గతంలో ఎవరైనా ఉన్నారా అంటూ ప్రశ్నించారు. ప్రస్తుతం పేద మహిళలు చేయూత పథకం ద్వారా నాలుగు విడతలుగా 18,750 రూపాయల చొప్పున అర్థిక సహాయం పొంది పలు రకాల చిరువ్యాపారాలు, గేదెలు కొనుగోలు చేసి కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటున్నారన్నారు. అనంతరం 5 కోట్ల యాభై ఒక్క లక్ష ఆరవై రెండు వేల ఐదు వందల రూపాయల చెక్కును ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డితో కలిసి చేయూత లబ్ధిదారులకు అందించారు. అనంతరం జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి డ్వాక్రా మహిళలు పాలాభిషేకం చేశారు. పార్టీ ఏర్పాటై 14 సంవత్సరాలు అయిన సందర్భంగా మండల పార్టీ నాయకులు మంత్రి మేరుగు నాగార్జునతో కేక్ కట్ చేయించారు. ఎంపీడీఓ శ్రీహరి, మండల పార్టీ అధ్యక్షుడు మండవ అప్పారావు, సీనియర్ నాయకులు గట్టినేని అయ్యన్న, మజీద్, సంజీవరావు, ఓబుల రెడ్డి, లక్ష్మీనారాయణ, చంద్రమౌళి, రాయపాటి రమేష్, పోతినేని శ్రీనివాసరావు కోఆప్షన్ మెంబర్ మూసా జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బెజవాడ రాము, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నారా సుబ్బారెడ్డి, సర్పంచ్‌లు పల్లపాటి లోకేశ్వరి, ఏకుల ఏడుకొండలు, రాయపాటి అరుణ డొక్కా మరియమ్మ, ఏపీఎం నరేంద్ర కుమార్, సీసీలు పాల్గొన్నారు.

చీమకుర్తి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గత ఐదేళ్ల నుంచి అందిస్తున్న సంక్షేమ పథకాలతో పేదల కుటుంబాల్లో వెలుగులు నింపారని జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. మంగళవారం రాత్రి చీమకుర్తి మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చీమకుర్తి బూచేపల్లి కల్యాణ మండపంలో నిర్వహించిన వైఎస్సార్ చేయూత కార్యక్రమంలో స్వయం సహాయక గ్రూపుల సభ్యులనుద్దేశించి మాట్లాడారు. సీఎం అందిస్తున్న సంక్షేమ పథకాలను నిరంతరం పొందాలంటే రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్ళీ సీఎం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తొలుత స్వయం సహాయక సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి అభినందించారు. అనంతరం చేయూత చెక్కు అందించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తదుపరి పుట్ట చెరువుపాలెంలో సిమెంట్ రోడ్డుకు మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఆర్.ఎల్.పురం, బూదవాడలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, ఆరోగ్య భవనాలను మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి, మాజీ మున్సిపల్ చైర్మన్ చల్లా అంకులు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, ఎంపీటీసీ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


చీమకుర్తి: స్టాల్స్‌ను పరిశీలిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున


చీమకుర్తి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మంత్రి మేరుగు నాగార్జున

ఉద్యోగులకు అండగా ఉంటా



మాట్లాడుతున్న బాలినేని

ఒంగోలు అర్బన్: ఏ ఉద్యోగి వచ్చినా.. ఏ సమస్యల చెప్పినా తనవంతు సహకారం అందిస్తానని, మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం అంబేడ్కర్ భవనంలో ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు చిట్టిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ఆత్మీయ కలయిక కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ కాకర్ల వెంకట రామిరెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా మాట్లాడారు. 1.30 లక్షల సచివాయ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించి సమాజంలో యువతకు గౌరవ స్థానం కల్పించారని, సచివాలయ ఉద్యోగులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు అండగా ఉండాలన్నారు. ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ అరవపాల్, వైఎస్సార్ ఆటీసీ సంఘం అధ్యక్షుడు చంద్రయ్య, మేడ్ అధ్యక్షులు దేవపాల్ ఇతర నాయకులు, సచివాలయ ఉద్యోగులు, ఇతర సంఘాల ఉద్యోగులు పాల్గొన్నారు.

భవనాల ప్రారంభం నేడు

కొత్తపట్నం: మండలంలో రూ.2.90 కోట్లతో పూర్తి చేసి భవనాలను బుధవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రారంభం చేయనున్నారు. మండలంలో 13 గ్రామ సచివాలయాలు, 13 రైతు భరోసా కేంద్రాలు, 11 హెల్త్ క్లీనిక్ సెంటర్లు పూర్తి చేశారు. కొత్తపట్నంలో గ్రామ సచివాలయం-2, బస్టాండ్ సెంటర్‌లో బస్‌షెల్టర్, రంగాయపాలెంలో రైతులకు విద్యుత్‌లైన్‌ను, కల్చరల్ బిల్డింగ్ శంకుస్థాపన, హెల్త్ క్లీనిక్ సెంటర్ ప్రారంభిస్తారు. పాదర్తిలో కల్చరల్ బిల్డింగ్, ఆర్‌బీకే ప్రారంభం, ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామన్నారు. కె.పల్లెపాపలెంలో సచివాలయం, ఆర్‌బీకే, హెల్త్ క్లీనిక్ సెంటర్ ప్రారంభిస్తారు. మోటుమాలలో డంపింగ్, గుండమాలలో సచివాలయం, ఆలూరులో డ్వాక్రా బిల్డింగ్, హెల్త్ క్లినిక్ సెంటర్, ఎస్సీలకు ఏర్పాటు చేసిన డ్వాక్రా బిల్డింగ్ ప్రారంభిస్తారు. మొత్తం రూ.2.99 కోట్లుతో పూర్తి చేసి భవనాలు, రూ.19 లక్షలతో డ్వాక్రా బిల్డింగ్‌లు శంకుస్థాపన చేస్తారు.

ప్రజల మనిషి బాలినేని


కొత్తపట్న బస్టాండ్ సెంటర్‌లో రూ.6 లక్షలతో నిర్మించిన బస్ షెల్టర్


కొత్తపట్నలో వైఎస్సార్ సీపీ కార్యాలయం

- వైఎస్సార్ సీపీ కార్యాలయం పగులగొట్టించి బస్ షెల్టర్ ఏర్పాటు
- ప్రయాణికుల సౌకర్యమే ముఖ్యమంటున్న బాలనేని
- నేడు కొత్తపట్నంలో బస్ షెల్టర్ ప్రారంభం చేయనున్న ఎమ్మెల్యే


పార్టీ కార్యాలయాన్ని కూల్చివేస్తున్న పొక్లెన్

కొత్తపట్నం: ప్రయాణికుల సౌకర్యార్థం ముఖ్యంగా భావించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని పగులగొట్టించి బస్ షెల్టర్‌ను నిర్మించడంపై అంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం దానిని ఆయన ప్రారంభించనున్నారు. వివరాలు.. మండల కేంద్రమైన కొత్తపట్నంలో బస్టాండ్ షెల్టర్ లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో కొత్తపట్నం మార్కెట్ యార్డు నుంచి కె.పల్లెపాలెం వరకు రూ.2.75 కోట్లు డబుల్ రోడ్డుకు నిధులు మంజూరయ్యాయి. ప్రస్తుతం రోడ్డు విస్తర్ణ పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో బస్టాండ్ నిర్మాణం కూడా చేపట్టాలని బాలినేని శ్రీనివాసరెడ్డి సూచించారు. బస్టాండ్ సెంటర్ పక్కనే రెండు సెంట్లతో వైఎస్సార్ సీపీ కార్యాలయం ఉందని.. దీనిని పగులగొట్టి బస్ షెల్టర్ నిర్మించాలన్నారు. అయితే దీనిపై కార్యకర్తలు కొంత అసంతృప్తి వ్యక్తం చేయగా.. పార్టీ కార్యాలయం ముఖ్యం కాదని, ప్రయాణికుల సౌకర్యమే ముఖ్యమని తెలిపారు. దీంతో బాలినేని ఆదేశాల ప్రకారం రూ.15 లక్షల విలువ చేసే బిల్డింగ్‌ను పగులగొట్టించారు. ఆ స్థలంలో బస్ షెల్టర్ నిర్మించాలని కార్యకర్తలను ఆదేశించారు. నెల రోజుల్లోనే పనులు పూర్తి చేశారు. ఆయన చొరవతో రోడ్డు విస్తరణకు స్థానికులు కూడా ఉత్సాహం చూపడం గమనార్హం. కాగా బుధవారం బాలినేని శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా బస్ షెల్టర్‌ను ప్రారంభించనుండటంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

రూ.6 లక్షల సొంత నిధులతో బస్‌షల్టర్ నిర్మాణం

వైఎస్సార్ సీపీ సీనియర్ నాయుకుడు, సొసైటీ అధ్యక్షుడు నాటరు తిరుపతిరెడ్డి తన సతీమణి నాటారు తిరుపతమ్మ జ్ఞాపకార్థం రూ.6 లక్షల సొంత నిధులతో బస్‌షల్టర్‌ను ఏర్పాటు చేశారు. బాలినేని శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు 80 అడుగుల పొడవు, 15 వెడల్పు, ప్రయాణికులు కూర్చోడానికి గ్రానైట్‌తో బల్లలు, గ్రానైట్‌తో ప్లాట్‌ఫాం, విద్యుత్ లైట్లు వివిధ రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేశారు.

క్లుప్తంగా

పేస్ కాలేజీలో నేడు క్యాంపస్ ఇంటర్వ్యూలు

ఒంగోలు: తమ కాలేజీలో బుధవారం శ్రీరామ్ ఫైనాన్స్ కంపెనీ క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తుందని కాలేజీ సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 బ్యాచ్‌లో బీటెక్ సివిల్, మెకానికల్, ట్రిపుల్‌ఈ, ఆటోమొబైల్, ఎంబీఏ విభాగంలో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ ఇంటర్వ్యూకు హాజరు కావొచ్చన్నారు. 2024 బీటెక్, ఎంబీఏ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపికకు హాజరుకాదలుచుకున్నవారు రెజ్యూమ్, ధ్రువపత్రాల నకలు, పాస్‌పోర్టు సైజు ఫొటో, ఆధార్ జెరాక్స్ తీసుకుని హాజరుకావాలన్నారు.

కరవది హైస్కూల్‌కు రూ.30 వేల విరాళం

ఒంగోలు రూరల్: రూరల్‌లోని కరవది జెడ్పీ హైస్కూలు సైన్స్ ల్యాబ్ ఆధునికీకరణకు అవసరమైన మెటీరియల్‌ను ప్రవసా ఆంధ్రులు గోరంట్ల వాసుబాబు అందజేశారు. మంగళవారం హైస్కూలు వేదికపై జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన అందజేశారు. హెచ్‌ఎం రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రూ.30 వేలు విలువచేసే ప్రయోగశాల సామగ్రిని ప్రముఖ వైద్యులు, కరవది గ్రామస్తులు డాక్టర్ పోతినేని శంకరరావు లాంఛనంగా అందించి ప్రారంభించారు. హెచ్‌ఎం రవికుమార్, సర్పంచ్ డి.కోటేశ్వరరావు, ఎంపీపీ పల్లపోలు మల్లిఖార్జునరెడ్డి, సొసైటీ చైర్మన్ వాకా కృష్ణరెడ్డి, ఎంపీటీసీ మన్నె శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తెలుగు సదస్సు ఆహ్వానం అందుకున్న అంకమ్మరావు

ఒంగోలు మెట్రో: తొలి తెలుగు దళిత కవితా వైతాళికుడు కుసుమ ధర్మన్న 125 వ జయంతోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన జాతీయ తెలుగు సదస్సులో పాల్గొని పత్ర సమర్పణ చేసేందుకు ప్రకాశం జిల్లా రచయితల సమాఖ్య అధ్యక్షుడు డాక్టర్ నూనె అంకమ్మరావుకు ఆహ్వానం అందింది. ఆమేరకు అంకమ్మరావు ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించారు. ఈనెల 16వ తేదీ రాజమండ్రిలో జరుగుతుందని చెప్పారు.

బొమ్మరిల్లు చిన్నారులకు చేయూత

ఒంగోలు సెంట్రల్: దోస్తీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాస ప్రారంభోత్సవ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో మంగళవారం బొమ్మరిల్లులోని అనాథ బాలబాలికలకు అన్నదానం నిర్వహించారు. షేక్ నాగూర్ వలి చేయూతతో అన్నదానం నిర్వహించినట్లు చెప్పారు. ఫౌండేషన్ చైర్మన్ మహబూబ్, మారెళ్ల సుబ్బారావు, షేక్ అబ్దుల్ కరీం, నత్తల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అరుదైన ఆచార్యులు జ్యోతి స్వరూప రాణి

ఒంగోలు మెట్రో: తన శిష్యులని కన్నబిడ్డల్లా భావించి ఆదరించే తల్లిగా నిశ్శబ్ద సాహితీ వేత్తగా విశేషంగా కృషి చేసిన గుజ్జర్లమూడి జ్యోతి స్వరూప రాణి అరుదైన ఆచార్యులని డాక్టర్ నూకతోటి రవికుమార్ పేర్కొన్నారు. ప్రొఫెసర్ గుజ్జర్లమూడి కృపాచారి సతీమణి తెనాలి, జేఎంజే డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ మాజీ వైస్ ప్రిన్సిపాల్, మాజీ హెడ్ తెలుగు డిపార్ట్‌మెంట్ డాక్టర్ బండారు జ్యోతి స్వరూపరాణి సంస్మరణ కార్యక్రమం స్థానిక ఎస్ఎస్ కంప్యూటర్‌లో మంగళవారం నిర్వహించారు. జానుడి సెంటర్ ఫర్ లిటరేచర్ అండ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జానుడి డైరెక్టర్ డాక్టర్ నూకతోటి రవికుమార్ అధ్యక్షత వహించారు.

సంక్షిప్తంగా

ఇళ్ల స్థలాలను పరిశీలించిన మేయర్


మ్యాప్‌ను పరిశీలిస్తున్న నగర మేయర్ గంగాడ సుజాత

ఒంగోలు: స్థానిక వెంగముక్కలపాలెం వద్ద ఇళ్ల స్థలాలను నగర మేయర్ గంగాడ సుజాత మంగళవారం పరిశీలించారు. స్థలాల్లో జరుగుతున్న పనులను మున్సిపల్ డీఈ పద్మజతో కలిసి పరిశీలించారు. లే అవుట్ మ్యాప్‌లో కమ్యూనిటీ స్థలాలు ఎక్కడున్నాయో తెలియజేశారు.

ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం


మందులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ బెజవాడ రాము, సిబ్బంది

మద్దిపాడు: ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని దొడ్డవరప్పాడు సర్పంచ్, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బెజవాడ రాము అన్నారు. మంగళవారం ఆయన దొడ్డవరప్పాడులో వైద్యశాఖ వర్గాలు నిర్వహించిన జగనన్న ఆరోగ్యసురక్ష-2 కార్యక్రమంలో మాట్లాడారు. ప్రజల ఆరోగ్యం కోసం తపించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి అంతా అండగా నిలవాలని కోరారు. డాక్టర్లు ఆనందమోహన్, శ్రావణ్ జగదీష్‌బాబు, వినీలా చౌదరి ఆసుపత్రి వైద్య సిబ్బంది, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

దశరాజుపల్లె.. ఒంగోలు రోడ్డు శంకుస్థాపన


నిర్మాణ పనులు

ఒంగోలు రూరల్: గతంలో అర్ధాంతరంగా ఆగిన దశరాజుపల్లె.. ఒంగోలు రోడ్డు నిర్మాణాన్ని తిరిగి మంగళవారం ప్రారంభించారు. రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఈ రోడ్డును జిల్లా పరిషత్ నిధులతో నిర్మించేందుకు నిధులు మంజూరయ్యాయి. మంగళవారం నిర్మాణ పనులు ప్రారంభ కార్యక్రమానికి దశరాజుపల్లె సర్పంచ్ శ్రీలక్ష్మీ చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షత వహించగా కన్వీనర్‌గా కార్యదర్శి రేవతి వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా ఎంపీపీ పల్లపోలు మల్లిఖార్జున రెడ్డి, సచివాలయ కన్వీనర్ సోమశేఖర్, సొసైటీ చైర్మన్ కృష్ణా రెడ్డి, డీఈ వేణుగోపాల్‌రెడ్డి పాల్గొనగా వైఎస్సార్ సీపీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి, సుబ్బారావు పాల్గొన్నారు.

బకింగ్‌హాం బ్రిడ్జిపై తారు రోడ్డు నిర్మాణం పూర్తి

కొత్తపట్నం: టీడీపీ ప్రభుత్వంలో వేయాల్సిన రోడ్డు వేయలేకపోయారు. దీంతో ఆ నిధులు రద్దయ్యాయి. పని అర్ధాంతంగా నిలిచిపోయింది. ఈ క్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పత్యేక శ్రద్ధ తీసుకుని రోడ్డు వేసే కార్యక్రమం చేపట్టారు. తాను సొంత నిధులు కేటాయించి బ్రిడ్జిను పూర్తి చేస్తానని హామీ ఇచ్చిన విధంగానే మంగళవారం పూర్తి చేశారు. ప్రయాణికులు బాలినేనికు కృతజ్ఞతలు తెలిపారు.